- 10 నిమిషాలకు మించి టాయిలెట్లో ఉండొద్దు!
- త్వరలో హెచ్ఐవీని నయం చేసే టీకా!
- వారానికి 24 గంటలే పని.. కెనడా ఆంక్షలు
- 26 నుంచి రైతు సంఘాల నిరాహార దీక్షలు
- దేశంలో తొలి మహిళా బస్ డిపో ప్రారంభం

... లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


ఆదివారం SUNDAY 17.11.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 142 ‖ వెల (Price) రూ.8.00 | విదియ


ఆదివారం, సూర్యోదయం: 6-22, సూర్యాస్తమయం: 5-40. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు కార్తిక మాసం కృష్ణ పక్షం తిథి: విదియ రాత్రి 9-06 వరకు. నక్షత్రం: రోహిణి సాయంత్రం 5-22 వరకు. వర్జ్యం: ఉదయం 10-05 నుంచి ఉదయం 11-33 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-14 నుంచి సాయంత్రం 5-38 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-08 నుంచి సాయంత్రం 4-53 వరకు. అమృతకాలం: పగలు 2-27 నుంచి పగలు 3-54 వరకు.


PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# అర్ధరాత్రి అరాచకం!

## పోలీసులు, ప్రైవేట్ మూకల దౌర్జన్యం.. లగచర్ల ఘటన రోజు బీభత్సకాండ




బీఆర్ఎస్ నేతలు సత్యవతి రాథోడ్, ఆర్ఎస్ ప్రవీణ్‌తో కలిసి వెళ్లి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు వినతిపత్రం అందజేస్తున్న లగచర్ల బాధితులు

- ఇండ్లలోకి చొరబడి మహిళల పట్ల వికృత ప్రవర్తన
- కరెంటు తీసి ఎక్కడపడితే అక్కడ తాకుతూ పైశాచికం
- భీతిల్లిన మహిళలు.. నేటికీ కోలుకోని రైతు కుటుంబాలు
- జరిగిన దాష్టీకాలను విలపిస్తూ వివరించిన బాధితులు
- లగచర్లలో స్త్రీలపై దాడిచేసిన వారిని విడిచిపెట్టేది లేదు
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య భరోసా

హైదరాబాద్, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ): లగచర్లలోని గిరిజన ఆడబిడ్డలపై పోలీసుల దాష్టీకాలు ఒక్కొక్కటీ ఆలస్యంగా వెలుగులోకి వస్తున్నాయి. అర్ధరాత్రి తండాలో కరెంట్ తీసేసి, చిమ్మచీకట్లో ఆడబిడ్డల ఛాతీల మీద తడుముతూ, బూటు కాళ్లతో తొక్కుతూ పోలీసులు, కొందరు ప్రైవేటు వ్యక్తులు చేసిన దారుణాలు బయటికొస్తున్నాయి. చిమ్మ చీకట్లలో చేతులతో స్తనాలను తడిమి.. అడ్డొచ్చినోళ్ల గొంతులు నులిమి.. ఇదేమిటని ప్రశ్నించిన ఆడబిడ్డల తొడలు కమిలేలా.. నుదురు › 2వ పేజీలో

*'అయ్యా బాంచెన్!.. అర్ధరాత్రి ముందుగనే లైట్లు తీసేసింద్రు. మందలకొద్ది పోలీసులు, వాళ్ల వెనుక గుర్తు తెలియని వ్యక్తులు ఇండ్లలోకి జొరబడ్డరు. తలుపులు తియ్యకపోతే గడ్డపారలతో పగులగొట్టి ఇంట్లకొస్తమన్నరు. మాకేం జరుగుతుందో అర్థంకాలె. భయపెట్టింద్రు. తలుపులు తీసిన ఇండ్లలోకి పొయ్యి.. ఆడోళ్లను ఇక్కడ (ఎదను చూపిస్తూ) తాకుతూ, చిమ్మ చీకట్ల ఇట్ల.. ఇట్ల పిసుకుతూ (ఉబికి వస్తున్న కన్నీళ్లను కొంగుతో తుడుచుకుంటూ) ఆగమాగం చేసిన్రు. కొందరైతే మా ముందల్నే బిడ్డల చేతులు బట్టుకొని చెరిచేందుకు ప్రయత్నించింద్రు.*

*.............. ఇది లగచర్ల బాధిత మహిళల మాట. రైతులు తిరగబడిన నాటి రాత్రి జరిగిన అరాచక కాండను శనివారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు వివరిస్తూ వారు కన్నీటి పర్యంతమయ్యారు.*







### బాధితురాలికి గుండెపోటు

- కుప్పకూలిన పులిచెర్లకుంట మహిళ
- హైదరాబాద్‌కు తరలించి చికిత్స › 2
- ఫార్మా ఆందోళన నేపథ్యంలో ఘటన
- బిక్కుబిక్కుమంటున్న గిరిజనులు

### గిరిజన సంఘాల చలో లగచర్ల

- 20న పర్యటించనున్న గిరిజన నేతలు
- రైతులకు సంఘీభావంగా కార్యాచరణ › 5
- ఎంపీని అడ్డుకున్నా బీజేపీ మాట్లాడదా?
- బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటే: రాంబాల్‌నాయక్

### ఫార్మా బాధితులకు సంపూర్ణ మద్దతు

- ఫార్మా ఏజెంట్లలా మోదీ, రేవంత్
- రైతులపై కేసులు ఎత్తివేయాలి..
- 19న లగచర్లలో పర్యటిస్తాం › 5
- సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా నేత రంగారావు



రాజేంద్రనగర్ కాంగ్రెస్ నేత మల్లాద్రినాయుడును పార్టీలోకి స్వాగతిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. చిత్రంలో మాజీమంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహమూద్‌అలీ, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, నాయకుడు కార్తీక్‌రెడ్డి

# కాంగ్రెస్ కవచం బీజేపీ

## రేవంత్‌ను తిడితే బీజేపీ ఎంపీలకు రోషమెందుకు?

## ముఖ్యమంత్రికి సహాయ మంత్రిగా బండి: కేటీఆర్

- ఆర్‌ఆర్ ట్యాక్స్ అనే మోదీ.. చర్యలెందుకు తీసుకోరు?
- అమృత్ టెండర్ల ఫిర్యాదుపై ఎందుకు మాట్లాడరు?
- మూసీలో లక్షన్నర కోట్లపై బీజేపీ ఎందుకు అడగదు?
- మణికొండ, మక్తల్, భువనగిరి మున్సిపాలిటీ చైర్మన్, వైస్‌చైర్మన్ పదవులను కాంగ్రెస్, బీజేపీ పంచుకోలేదా?
- ఆ రెండు పార్టీల అక్రమ బంధానికి ఇవి నిదర్శనాలు కావా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్
- అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరిన రాజేంద్రనగర్ కాంగ్రెస్ నేతలు మల్లాద్రినాయుడు, షేక్ ఆరిఫ్, భాస్కర్‌గౌడ్

*మేం రేవంత్‌ను విమర్శిస్తే బీజేపీ ఎంపీలకు రోషం ఎందుకు? బండి సంజయ్, రఘునందన్‌రావు, విశ్వేశ్వర్‌రెడ్డి, అర్వింద్ ఎందుకు తట్టుకోలేకపోతున్నరు? వీళ్లు కాంగ్రెస్‌లో ఉన్నరా? లేక రేవంత్ బీజేపీలో ఉన్నడా?*

*-కేటీఆర్*

హైదరాబాద్, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి బీజేపీ రక్షణ కవచంగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డికి బండి సంజయ్ సహాయక మంత్రిగా మారారని ఎద్దేవా చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లాద్రినాయుడు, భాస్కర్‌గౌడ్, షేక్ ఆరిఫ్, వెంకటేశ్ తమ అనుచరులతో కలిసి కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ సమక్షంలో శనివారం తెలంగాణభవన్‌లో › 2వ పేజీలో

బీఆర్ఎస్‌ను ఫినిష్ చేయడం రేవంత్ తరం కాదు | అలా అన్నోళ్లే కాలగర్భంలో కలిశారు: కేటీఆర్





